# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 14 జూన్, 2026 | పేజీలు : 06


## వసతిగృహాలు, విద్యాసంస్థలలో నిర్లక్ష్యం వహించొద్దు




## డ్రగ్స్ నిర్మూలన ప్రతీఒక్కరి బాధ్యత




జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు ఐఎంఏ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో జూన్ 26న నిర్వహించనున్న యాంటీ డ్రగ్ 3కే రన్ కరపత్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్ శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాల్లు ఎంతో అవసరమన్నారు. రన్ స్ట్రాంగ్ – లివ్ ఫ్రీ, సే నో టు డ్రగ్స్ నినాదంతో వివేకానంద మినీ స్టేడియం నుంచి ఐఎంఏ భవన్ వరకు 3కే రన్ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఐఎంఏ కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు.ఈ రన్‌లో ప్రజలు, విద్యార్థులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.





## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం

**ప్రజాపక్షం/కరీంనగర్:**మంచిర్యాల జిల్లా పర్యటనకు వెళ్తూ మార్గమధ్యంలో కరీంనగర్ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొద్దిసేపు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఆగారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి జిల్లాలోని తాజా పరిస్థితులు, జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, ఆర్డీవో షర్మిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మృతదేహాలను స్వస్థలాలకు త్వరగా పంపించాలి




## అన్ని హంగులతో ప్రారంభానికి కలెక్టరేట్ సిద్ధం




## మంత్రి జూపల్లి కృష్ణారావుకు స్వాగతం పలికిన కలెక్టర్



## యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలి

**ప్రజాపక్షం/చొప్పదండి** :యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని బ్లడ్ మోటివేటర్ గొల్లపల్లి నరేష్ కోరారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన గొల్లపల్లి నరేష్ అత్యవసర సమయంలో రక్తదానం చేస్తూ ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ఇప్పటికి 41 సార్లు రక్తదానం చేసి విలువైన ప్రాణాలు కాపాడుతూ ఉన్నాడు. అదేవిధంగా ప్రత్యేక రోజులోనూ రక్తదాన శిబిరాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కొత్త రక్తదాతలను తయారు చేస్తున్నాడు. జూన్ 14 వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా ప్రతి ఒక్కరూ రక్తాన్ని అందించడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని యువత కూడా సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి రక్తం దానం చేయాలని కోరారు.

## బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం

**ప్రజాపక్షం / చొప్పదండి:**ప్రధాని మోదీ 12 ఏళ్ల ప్రజాసేవను పురస్కరించుకొని బిజెపి జాతీయ నాయకత్వం పిలుపుమేరకు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం మన బడి మన బాధ్యత స్వచ్ఛత అభియాన్ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా కోశాధికారి వైద రామనుజం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉదయం నాయకులతో కలిసి టిఫిన్ బ్రేక్ నిర్వహించిన అనంతరం పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రత, విద్యార్థుల పునఃచేరిక, విద్యాభివృద్ధిపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్, కౌన్సిలర్ జిట్టా మంగ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి చల్లా అనూష్, బిజెవైఎం జిల్లా నాయకులు మంచికట్ల మల్లేశ్, సమరిరెడ్డి, తడూరి రామకృష్ణ, అర్జవెల్లి శ్రీనివాస్, కోటగిరి ప్రశాంత్, అనుకారి సాయికృష్ణ, గంగు సంపత్, మహిళామోర్చ అధ్యక్షురాలు పెరికాల రమాదేవి, ఒబిసి మోర్చా అధ్యక్షుడు అమరగొండ తిరుపతి, కిసాన్మోర్చా అధ్యక్షుడు మనీశ్ రెడ్డి, ఎగురుల అంజయ్య, అనుమాండ్ల కోటేశ్, సిరిపురం గంగారం, జాగిరి రాజేందర్ పోనాల అజయ్‌తోపాటు కార్యకర్తలు పాల్గొని శ్రమదానం చేశారు.

## వెలమ కార్పొరేషన్ చైర్మన్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు దేశెట్టి జీవన్, ఇటీవల తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావును మెట్పల్లిలోని జువ్వాడి భవన్‌లో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం నర్సింగరావును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీవన్ మాట్లాడుతూ, పేదల సంక్షేమమే ధ్యేయంగా కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న జువ్వాడి నర్సింగరావు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని దేశెట్టి జీవన్ ఆకాంక్షించారు.

# ఆదర్శంగా నిలిచిన ఖాజీపూర్ సర్పంచ్

**ప్రజాపక్షం /కొత్తపల్లి :**ప్రభుత్వ పాఠశాలకు స్వంత డబ్బులతో స్కూల్ వ్యాన్ కొనుగోలు చేసి సర్పంచ్ పలువురికి ఆదర్శంగా నిలిచారు. ప్రధాని నరేంద్ర మోదీ 12 సంవత్సరాల సుదీర్ఘ అద్భుతమైన పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు స్వచ్ఛ పాఠశాల మన బడి మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి మండలం ఖాజీపూర్ గ్రామ సర్పంచ్ గొప్ప వినూత్న ఆదర్శవంతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల రవాణా ఇబ్బందులను తొలగించి వారి భవిష్యత్‌కు భరోసా ఇవ్వాలనే సంకల్పంతో ఖాజీపూర్ గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి అంజనీ కుమార్ తన స్వంత డబ్బులతో ప్రత్యేకంగా ఒక స్కూల్ వ్యాన్ కొనుగోలు చేసి పాఠశాలకు అందజేశారు. మన బడి మన బాధ్యత కేవలం నినాదం కాదని అది మన కర్తవ్యమని గుర్తు చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అన్ని వసతులు కల్పించినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు. సర్పంచ్ అంజనీ కుమార్ చూపిన ఉదారతను విద్యాభిమానాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ఎంతవో ఆనందం గ్రామ ప్రముఖులు, వార్డు సభ్యులు, విద్యార్థి తల్లిదండ్రులు, యువత ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# రూ.3 లక్షల ప్రొసీడింగ్ లెటర్ అందజేత

### కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలు, వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుంది

### జువ్వాడి నర్సింగరావు



**ప్రజాపక్షం /మెట్‌పల్లి :**మెట్‌పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు. గంగపుత్ర సంఘ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి మంజూరైన రూ.3 లక్షల ప్రొసీడింగ్ లెటర్‌ను మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పల్లె శంకర్, మాన్కాల గంగాధర్ తదితర గంగపుత్ర సంఘ ప్రతినిధులకు అందజేశారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలు, వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి పని చేస్తోందన్నారు. రాష్ట్రంలోని వివిధ కుల సంఘాల కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు.మెట్‌పల్లి గంగపుత్ర సంఘ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందించడం సంతోషంగా ఉంద న్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పల్లె శంకర్, కుడుముల సాయన్న, ఆర్యూర్ గంగన్న, మగ్గిడి సురేష్, మాన్కాల గంగాధర్,పర్మి నరసయ్య,దీటి దీపక్,మాన్కాల పోచయ్య,పారుపల్లి కిషన్,ఆర్యూర్ రాజేష్, పారుపల్లి గంగాధర్‌తో పాటు గంగపుత్ర సంఘ సభ్యులుపాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేడిపల్లిపై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకోం

### మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్

**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి నియోజకవర్గం ప్రజల అభివృద్ధితోపాటు వారి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యంపై రాజకీయ దురుద్దేశంతో బీఆర్‌ఎస్ నాయకులు చేస్తున్న నిరాధార, అవాస్తవ వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్ హెచ్చరించారు. చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో డైరెక్టర్లతో కలిసి మీడియాతో శనివారం ఆయన మాట్లాడారు. ఒకప్పుడు మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి ఇప్పుడు అదే నాయకులకు వత్తాసు పలుకుతూ వారిని గెలిపిస్తానని చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. గతంలో సుంకె రవిశంకర్ పెద్ద అవినీతిపరుడని ప్రతి పనికి వెల కట్టి అడుగుతాడని ఆరోపించిన జీవన్ రెడ్డి నేడు ఆయనకు మద్దతుగా మాట్లాడడం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని అన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, హేళన చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రెండుసార్లు ఓటమి ఎదురైనా మొక్కవోని దీక్షతో పట్టుదలతో ప్రజాసేవకే అంకితం అవుతూ ప్రజా సమస్యలపై కొట్లాడి మూడవసారి ఘన విజయం సాధించి ప్రజల మనిషిగా పేరు పొందుతున్న మేడిపల్లి పై ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. ఏనుగు రవీందర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని దమ్ముంటే ప్రజాక్షేత్రంలో గెలిచి మాట్లాడాలని చురకలు అంటించారు. ఏలాంటి రాజకీయ నేపథ్యం లేని కుటుంబం నుంచి వచ్చిన మేడిపల్లి కష్టపడి ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ అంచెలంచెలుగా ఎదుగుతూ శాసన సభ్యునిగా, డీసీసీ అధ్యక్షునిగా ఎదిగారని అలాంటి నాయకున్ని విమర్శించే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. ఎమ్మెల్యే మేడిపల్లిని విమర్శించే స్థాయి తనది కాదని ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ప్రజల్లో జోకర్‌గా మిగిలిపోవడం ఖాయమని అన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఎవరిది ఏలాంటి రాజకీయమో చూస్తున్నారని ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్‌ఎస్ నేతలు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే పని చేస్తున్నారని వ్యక్తిగత విమర్శలు, అసత్య ప్రచారాలతో ప్రజల మద్దతును పొందలేరని ప్రతిపక్ష నాయకులు గుర్తించాలని అన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, చుప్ప శ్రీనివాస్, పేరుమండ్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# నృసింహుడిని దర్శించుకున్న ఎండోమెంట్ కమిషనర్



**ప్రజాపక్షం/ధర్మపురి :** ప్రముఖ పుణ్య క్షేత్రం,జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారిని శనివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హన్మంతరావు దర్శించుకున్నారు. స్వామివారి దర్శనార్థం ఆలయానికి చేరుకున్న కమిషనర్‌కు దేవస్థానం అధికారులు సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా ప్రధానాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హన్మంతరావు అన్ని అనుబంధ ఆలయాలలోని స్వామివారలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్ శేషవస్త్రం,ప్రసాదం,స్వామివారి చిత్రపటాన్ని కమిషనర్ కు అందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్,ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసచార్యులు,రమణయ్య,అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌యుఐ జాతీయ అధ్యక్షుడిని కలిసిన రాష్ట్ర కార్యదర్శి

**ప్రజాపక్షం / గంగాధర :**నీట్ పేపర్ లీకేజీ, సిబిఎస్ఇలో అవకతవకతలతో విద్యా వ్యవస్థను వ్యాపారం చేస్తున్నారని నిరసిస్తూ చేపట్టిన రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమానికి హాజరైన ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షులు వినోత్ జాకర్‌ని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల సుమంత్ శనివారం హైదరాబాద్‌లో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ ఎన్ఎస్‌యుఐ రాష్ట్రంలో, కరీంనగర్ జిల్లాలో మరింత బలోపేతం చేస్తామని అన్నారు.

## విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

**ప్రజాపక్షం/చొప్పదండి:**విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి చూపి భావిభారత పౌరులుగా ఎదగాలను డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి సూచించారు. గతనెల రోజులుగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వాలీబాల్ ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించారు. శిబిరంలో విద్యార్థులు సుమారు 30 మంది పాల్గొన్నారు. శనివారం ఉచిత వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియల్ వాలీబాల్ క్రీడాకారులు బొడిగె వెంకటేశ మేడి శంకరయ్య, యామ మల్లేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఎస్సారార్‌కు 2 కాంస్య పతకాలు

**ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ :** తెలంగాణ 12వ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఎస్సారార్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 2 కాంస్య పతకాలు సాధించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపారు. బి.ఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఈ.విష్ణువర్ధన్ 20 వేల మీటర్ల రేస్‌వాక్ విభాగంలో కాంస్య పతకం, బి.ఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థి దుర్గం మాలవతి 100 మీటర్ల పరుగు పందెంలో 1070 సెకన్ల టైమింగ్‌తో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్స్ నితిన పాఠక్, టి.రాజయ్య, టీజీసీజీటీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.కె.సురేందర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ బి.అశోక్, అధ్యాపక బృందం విజేతలను అభినందించారు.

## కెల్లేడు పాఠశాలలో 'మన బడి' కార్యక్రమం

**ప్రజాపక్షం/ మానకొండూర్ :**ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు మానకొండూర్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మన బడి మన బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని కెల్లేడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచ్ ఆడెపు రజిత విజయ్, వార్డు సభ్యులు కొలని తిరుమల శ్రీనివాస్, దాసరి అంజలి చంద్రయ్య, రావుల తిరుపతి, పూసాల సాయికుమార్, దాసరి చంద్రయ్య, గద్దం రాజేందర్, మాతంగి సమ్మయ్య, మాతంగి తిరుపతమ్మ, మాతంగి ఓదమ్మ తదతరులు పాల్గొని పాఠశాలోని పరిసరాలను శుభ్రం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలను స్వచ్ఛ పాఠశాలలుగా మార్చిన కేంద్ర మంత్రి

**ప్రజాపక్షం/జమ్మికుంట** :ప్రధానిమోదీ 12 సంవత్సరాల సుపరిపాలనను పురస్కరించుకొని కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను స్వచ్ఛ పాఠశాలలుగా మార్చిన ఘనత కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కే దక్కుతుందని పట్టణ అధ్యక్షులు కొలగాని రాజు అన్నారు. శనివారం జమ్మికుంట ప్రభుత్వ పాఠశాలలోని తరగతి గదులను నీటితో కడిగి బయట చెత్తను తొలగించి పట్టణంలోని పది పాఠశాలలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని వారిని ప్రోత్సహించేందుకు గత సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు 20 వేల సైకిల్స్ పంపిణీ చేసిన ఎంపి బండి సంజయ్ ఈ సంవత్సరం కూడా ఒకే విడతలో 20 వేల సైకిల్స్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, కొలకాని రాజుకుమార్, గుర్రం కావ్య పరశురాం, తుర్పాటి చందనశంకర్, జీడి మల్లేశ్, టంగుటూరి రాజ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కైలాసకోటి గణేశ్, రాచపల్లి ప్రశాంత్, ఉపాధ్యక్షులు అడువాల శ్రీధర్, కొమ్ము అశోక్, కేస స్వరూప,అప్పం మధు, కొండ్లె నగేశ్, గంగాభవాని, ఆకుల పోచయ్య, బూత్ అధ్యక్షులు సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గం ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగ రావు అన్నారు.ఈ మేరకు సిరిపూర్ గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి మూడు లక్షల నిధులు మంజూరు కాగా ప్రొసీడింగ్ పత్రాలను శనివారం మహిళా సంఘం సభ్యురాళ్లకు అందజేశారు. అదేవిధంగా గుండంపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనచేశారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ గ్రామ సర్పంచ్ పెంట సౌజన్య శ్రీనివాస్,గుండంపల్లి గ్రామ సర్పంచ్ డప్పుల పద్మా నరసయ్య, ఏఎంసి చైర్మన్ పుష్పలత నర్సయ్య,పార్టీ మండల అధ్యక్షుడు మాట్ల సోమయ్య కిసాన్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి,నాయకులు నల్ల బాపూ రెడ్డి సోమ నాగార్జున్ రెడ్డి,మాసం తిరుపతి ,రోండ్ల రాజారెడ్డి,రవీందర్,ఉన్నారు.

## మృతుడికుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**ప్రజాపక్షం/ముత్తారం:**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ తాజా మాజీ ఎంపిటిసి దొడ్డ గీతా రాణి సోదరుడు ఎలిమిళ్ళ సమ్మయ్య ఇటీవల హుజురాబాద్‌లో మరణించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.వారి నివాసానికి వెళ్లి సమ్మయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చుతూ తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో అడవి శ్రీరాంపూర్ సర్పంచ్ కొట్టే ఉపేందర్అన్నపూర్ణ, వార్డు సభ్యులు దామ మదన్, వీరగోని అంజి, మార్త మహేందర్ అలాగే కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోడేటి శశి కుమార్ గౌడ్,రామ్ రాజయ్య,దాసరి చంద్ర మౌళి,యూత్ కాంగ్రెస్ నాయకుడు లక్కం రాజు,తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల బెడద నుండి విముక్తి



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడ్ గ్రామంలో వీధి కుక్కల సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి నుండి ఒక నిపుణుల బృందాన్ని రప్పించారు.ఈ బృందం గ్రామంలోని వీధి కుక్కలను సురక్షితంగా బంధించి,సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న అటవీ ప్రాంతంలో వదిలిపెట్టింది. దీర్ఘకాలిక సమస్యను తీర్చినందుకు గ్రామ ప్రజలు సర్పంచ్, ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అడ్వాన్స్‌డ్ టెక్నాలజీలో గ్రామీణ విద్యార్థులు ముందుండాలి

### డాక్టర్ రఘు చిట్నేని



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :**మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం కొంతమంది విద్యార్థులకే పరిమితమవుతోందని, అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకుని గ్రామీణ విద్యార్థులు టెక్నాలజీ రంగంలో ముందుకు రావాలని డాక్టర్ రఘు సూచించారు.రానున్న రోజుల్లో ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు (టెక్ స్కిల్స్) కలిగిన వారికి విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు.మెట్‌పల్లిలోని ఐక్యూ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం నిర్వహించిన విద్యార్థుల సర్టిఫికేట్ ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ, ఐక్యూ సిఇఒ యాసిన్, ఎండీ మహ్మద్ బిస్మిల్లా ఆధ్వర్యంలో మూడు జిల్లాలకు చెందిన గ్రామీణ విద్యార్థులకు రెండు నెలల పాటు టెక్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా అందించిన సర్టిఫికేట్లు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను మరింత పెంచుతాయని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ఈ రంగాల్లో నైపుణ్యాలు సాధించి పోటీ ప్రపంచంలో ముందుండాలని సూచించారు.కొత్త విషయాలు,కొత్త సాంకేతికతలను నేర్చుకోవడంలో ఎలాంటి వెనుకడుగు వేయకూడదని ఆయన విద్యార్థులకు సూచించారు. నైపుణ్యాలు కలిగిన యువతకు ఉద్యోగ అవకాశాలు, జాబ్ ప్లేస్‌మెంట్ల విషయంలో తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ నిర్వాహకులు,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన జువ్వాడి నర్సింగ రావు



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ రావు. సిఎం రిలీఫ్ ఫండ్ (సిఎమ్ఆర్ఎఫ్) చెక్కులను మూడు మండలాలకు చెందిన 47 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మొత్తం 47 మంది లబ్ధిదారులకు గాను రూ.17 లక్షల 72 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ రావు మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ పెద్ద భరోసాగా నిలుస్తోందని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ఈ నిధులు కొంతమేర ఉపశమనం కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల మంజూరు వేగంగా పెరిగిందని,నియోజకవర్గ స్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.అదేవిధంగా మెట్‌పల్లి పట్టణంలో గంగపుత్ర సంఘ అభివృద్ధి పనులకు, కోరుట్ల పట్టణంలోని పెద్దమ్మ ఆలయ అభివృద్ధికి, అలాగే ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామంలో గంగపుత్ర సంఘ భవనం నిర్మాణానికి మరియు స్మశాన వాటిక వద్ద రెండు బోర్ల మంజూరుకు సంబంధించి ఎస్‌డిఎఫ్‌నిధుల నుండి ప్రొసీడింగ్ పత్రాలు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మూడు మండలాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానాన్ని స్వచ్ఛందంగా ఆస్వాదిస్తేనే విజేతలుగా నిలుస్తారు

### లయన్ జిల్లా గవర్నర్ కోదండరామ్ సింహరాజు

**ప్రజాపక్షం / కొత్తపల్లి :**కౌమర యువతలో పాఠ్యాంశాలతోపాటు సరైన ఆధునిక జీవన నైపుణ్యాలు పెంపొందిస్తేనే విజ్ఞాన వివేక సమపన్నులు అవుతూ రేవటి భారతదేశానికి సమర్థవంతమైన నాయకత్వం అందిస్తారని లయన్ జిల్లా గవర్నర్ సింహరాజు కోదండరామ్ అన్నారు. శనివారం కొత్తపల్లి సెయింట్ జార్జ్ ఇంటర్నేషన్ల్ పాఠశాల ప్రాంగణంలో శాతవాహన లయన్స్ క్లబ్ నిర్వహించిన ప్రతిష్టాత్మక రెండు రోజుల లయన్స్ క్వెస్ట్ టీచర్ ట్రైనింగ్ వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీనేజ్ యువతలో సామాజిక భావోద్వేగాలను నియంత్రిస్తూ దానికి అనుగుణంగా వారి మానసిక స్థాయిని సరైన పద్ధతిలో సాధించేందుకు చదువుతోపాటు వ్యక్తిత్వ వికాస శిక్షణ అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని లయన్స్ క్వెస్ట్ శిక్షణ దోహదపడుతుందని లయన్ ఎం.భద్రేశం అన్నారు. ఎ.శివప్రసాద్ మాట్లాడుతూ మార్కులు, ర్యాంకు చుట్టూ తిరుగుతున్న నేటి విద్యావిధానంలో పరిపూర్ణ వ్యక్తిత్వ నిర్మాణానికి కృషి జరగడానికి క్వెస్ట్ దోహదపడుతుందన్నారు. పాఠశాల చైర్మన్ డా.ఫి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి నిపుణులు తయారు చేసిన అంశాలతో కూడిన శిక్షణ అవకాశాన్ని తాము సద్వినియోగం చేసుకుంటామని పేర్కొన్నారు. బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థి చుట్టూ సహచరులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పౌర సమాజం వలయం ఏర్పడిందన్నారు. పి.ప్రవీణ్, ఎం.మహేందర్, ఈ.రమేశ్, వి.జగదీశ్వర చారి, పి.సురేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రైనర్ కె.రేణుకతోపాటు పి.ఫాతిమారెడ్డి ప్రిన్సిపల్ ప్రియదర్శినిలు అతిథులను సత్కరించారు.

## మాలల ఆత్మ గౌరవం కాపాడాలి

**ప్రజాపక్షం / గంగాధర :**రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనాభా ప్రాతిపదికన వెనుకబడిన మాలల సంక్షేమం కోసం తక్షణమే ప్రత్యేక మాల కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని మాల మహానాడు చెన్నయ్య సంఘం డిమాండ్ చేసింది. శనివారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఎస్‌సి వర్గీకరణ, రిజర్వేషన్‌ల అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాలల జనాభా సుమారు 25 నుంచి 30 లక్షలపైనే ఉన్నప్పటికీ తక్కువ చేసి చూపించడం దారుణమన్నారు. ఇటీవల జరిగిన ఎస్సీ వర్గీకరణ వల్ల మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నష్టాన్ని భర్తీ చేయాలంటే ప్రభుత్వం తక్షణమే వర్గీకరణలోని రోస్టర్ పద్ధతిని సవరించి మాలలకు విద్య, ఉద్యోగ రంగాల్లో సముచిత స్థానం కల్పించాలని కోరారు. జనాభా నిష్పత్తికి అనుగుణంగా ఎస్‌సివర్గీకరణ శాతాన్ని ప్రస్తుతమున్న 15 నుంచి 25 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు రుద్రబట్ల తిలక్‌రాజ్, ప్రధాన కార్యదర్శి బుర్ర రేణుక, గంగాధర మండల అధ్యక్షులు తాళ్ల సురేశ్, ప్రధాన కార్యదర్శి జవ్వాజి జవ్వాజి మహేందర్, ఉపాధ్యక్షులు తుమ్మల లక్ష్మణ్, గ్రామశాఖ అధ్యక్షులు తాళ్ల స్వామి, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి కుమార్, కోశాధికారి తాళ్ల రమేశ్, నాయకులు తాళ్ల శ్రీనివాస్, పెరుమాండ్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఐటిలో సీటు సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** బాసర త్రిబుల్ ఐటీ ఫలితాల్లో సీటు సాధించిన చిట్టాపూర్ గ్రామానికి చెందిన బద్దం మనస్వినిని గ్రా మానికి చెందిన నాయకులు శనివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. మల్లాపూర్ ఆదర్శ పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి బాసర త్రిబుల్ ఐటీ కి ఎంపికవడం గ్రామానికి గర్వకారణం అని, భవిష్యత్తులో మరింతగా రాణించి గ్రామానికి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.చిట్టాపూర్ పిఎసిఎస్ చైర్మన్ నేరెళ్ల మోహన్ రెడ్డి, సామాజిక కార్యకర్త విష్ణువర్ధన్ రాజు, గడ్డం లింగారెడ్డి అంజిరెడ్డి సత్యనారాయణ వినోద్ రాజేశం సాయికుమార్ రాజేందర్ శ్రీధర్ గౌడ్ లక్ష్మి రెడ్డి హనుమంత్ రెడ్డి,తదితరులున్నారు.

## ట్రిపుల్ ఐటీకి 8 మంది ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఎంపిక

**ప్రజాపక్షం/గొల్లపల్లి:** 2026–27 విద్యా సంవత్సరానికి చదువుకోవడానికి గాను జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్ )నుంచి 8 మంది విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీలో ప్రవేశానికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని ప్రిన్సిపల్ సుంకరి రవి అన్నారు.చీర్ల వైష్ణవి ,బండారి కీర్తి ,రంగు రసగ్న,బరిగెల అద్వైత ,శ్యామల పవన్ తేజ ,పొలగాని షణ్ముక ప్రియా,బంక శ్రీజ ,మారం అక్షిత లు బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపిక అయినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు చాలా క్రమశిక్షణ పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు .ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలిపారు .విద్యార్థులు ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** మంథని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శనివారం మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు,జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. **ప్రధాన డిమాండ్లు ఇవే :** ఉద్యోగాల క్రమబద్ధీకరణ అనేక ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో మున్సిపల్ కార్మికులు పని చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కార్మికులందరినీ తక్షణమే పర్మినెంట్ చేయాలి.కనీస వేతనం: కార్మికులకు కనీస వేతనం 26,000 అమలు చేయాలి.సమాన వేతనం: సమాన పనికి సమాన వేతనం సూత్రాన్ని వర్తింపజేయాలి.ఈ ధరల పె రుగుదలకు నిరసనగా ఈ నెలలో జరిగే దశలవారీ ఉద్యమాల్లో ము న్సిపల్ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు మల్లేష్,చందు,గట్టయ్య,రాజేష్, పోచమ్మ,సు క్కమ్మ,భా గ్య, తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం చేసిన వ్యక్తిని, అతనికి సహాయం చేసిన వ్యక్తిఅరెస్టు

**ప్రజాపక్షం /సారంగాపూర్:**తేది 25.05.2025 రోజున రామాలయం గుడిలో గల 15తులాల రెండు వెండి కిరీటాలు దొంగతనం జరగగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో అనుమానస్పదంగా తిరుగుతున్న సారంగాపూర్ గ్రామానికి చెందిన తునికి గంగాచారి అను వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా విచారణలో భాగంగా అతడు తాను మద్యం తాగుడుకు బానిసై తాగడానికి డబ్బులు లేకపోవడంతో దొంగతనం చేయాలని నిర్ణయించుకుని రామాలయం గుడిలో గల వెంకటేశ్వర స్వామికి సంబంధించిన రెండు వెండి కిరీటాలను దొంగతనం చేశానని, ఒప్పుకుని అట్టి రెండు వెండి కిరీటాలను జగిత్యాలలోని కట్టా లక్ష్మణా చారి అను వ్యక్తి వద్ద వాటిని ముక్కలుగా కట చేసి జగిత్యాలలోని పుదలే గణేష్ అను వ్యక్తి వద్ద వాటిని కరిగించి అందులో నుండి రెండు తులాల వెండిని అమ్ముకుని వచ్చిన డబ్బులతో మద్యం తాగి జల్సాలు చేశానని ఒప్పుకున్నాడు. గంగాచారి వద్ద నుండి 13 తులాల వెండిని స్వాధీనం చేసుకుని అతనికి సహాయం చేసి కిరీటాలను కట్ చేసిన వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకుని అరెస్టు చేయడం జరిగిందని ఎస్సై గీత తెలిపారు. అలాగే దేవాలయాల్లో, ప్రార్థన మందిరాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా ఎస్సై గీత పేర్కొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ అధ్యక్షున్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నిజాంసాగర్‌:** నిజాంసాగర్ మండలంలోని వెల్గనూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కయ్యం వీరారెడ్డి కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఏలే మల్లిఖార్జున్‌లు శుక్రవారం వీరారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు వీరారెడ్డి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు. వారితో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## వాసవి మాతకు ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/పెంచికలపేట్ :** అధికమాసం పురస్కరించుకుని మండల కేంద్రంలోని సంజీవనగర్ కోదండరామాలయంలో వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మవారికి 33 రకాల నైవేద్యాలను సమర్పించి, అధిక వాయనం అర్పించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆర్యవైశ్య మండల అధ్యక్షురాలు చిలువేరి శారద, పుల్లూరు వనిత కోశాధికారి, సంజీవనగర్ ఆర్యవైశ్య గ్రామ అధ్యక్షురాలు రావుల ఉదయశ్రీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అధికమాసం సందర్భంగా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వాసవి మాతను దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చిలువేరి శారద, పుల్లూరు వనిత, రావుల ఉదయశ్రీ, స్థానిక ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## రాంటేక్ గ్రామాభివృద్ధికి రూ.70 లక్షల నిధులు మంజూరు

**ప్రజాపక్షం / భైంసా :** రాంటేక్ గ్రామాభివృద్ధి కి 70 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలియజేశారు. గ్రామం లో సిసి రోడ్ల నిర్మాణంతో పాటు మంతెన డ్రైనేజీ నిర్మాణ చపట్లనున్నట్లు వెల్లడించారు. గతంలో ఎన్నడు లేని విధంగా అన్ని గ్రామాల్లో పెద్ద మొత్తంలో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపట్టామని అదే విధంగా గ్రామాల్లో మహిళా సమైక్యా భవన నిర్మాణాలు, గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు చేపడుతామన్నారు. ఎమ్మెల్యే కు రాంటేక్ సర్పంచ్‌ః గంగాధర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి నర్సాగౌడ్ మచ్‌కల్ సర్పంచ్ ఆత్మ స్వరూప్, నాయకులు సాయన్న తదితరులు పాల్గొన్నారు.



## బంబారా ఆశ్రమ పాఠశాలలో దోమల నివారణ మందు పిచికారీ

**ప్రజాపక్షం/వాంకిడి :** వాంకిడి మండలంలోని బంబారా ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శనివారం దోమల నివారణ మందును పిచికారీ చేశారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ వాంకిడి ఆసుపత్రి ఆరోగ్య విస్తరణాధికారి రవి దాస్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణ, తరగతి గదులు, వసతి గృహాలు, వంటశాల పరిసరాలు, మురుగు నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో ఏసీఎం ఐదు శాతం దోమల నివారణ మందును విస్తృతంగా పిచికారీ చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గ్రామ సర్పంచ్ బెండారే కృష్ణాజీ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పాఠశాల పరిసరాలతో పాటు గ్రామంలోని ప్రతి ఇంటి చుట్టూ పరిశుభ్రతను పాటించాలని, నీరు నిల్వ ఉండే ప్రదేశాలను తొలగించడం ద్వారా దోమల వ్యాప్తిని నియంత్రించవచ్చని సూచించారు. ఆరోగ్య విస్తరణాధికారి రవిదాస్ మాట్లాడుతూ జ్వరం,



తలనొప్పి, ఒళ్లునొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని కోరారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండే పాత్రలను తొలగించాలని పేర్కొన్నారు. ప్రజల సహకారంతోనే సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి రవి దాస్, సర్పంచ్ బెండారే కృష్ణాజీ, ఏఎన్‌ఎం సునంద, ఆశా కార్యకర్త లక్ష్మీ, ఆసుపత్రి సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాల స్థితిగతులపై సమీక్ష.. రామశేషయ్యకు వీడ్కోలు

**ప్రజాపక్షం/మందమర్రి :** సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శనివారం వాహనాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో జిఎం (ఇ అండ్ ఎం) ట్రాన్స్‌పోర్ట్ ఏరియా పరిధిలోని సొంత, అద్దె వాహనాల స్థితిగతులపై ప్రత్యేక ఆరా తీశారు. వాహనాల రకం, ఆర్‌టిఏ ఫిట్‌నెస్, బీమా, కాంట్రాక్టుల గడువు, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. తుక్కు కింద తొలగించాల్సిన వాహనాలపై చర్చించి, రవాణా వ్యవస్థలో పారదర్శకత, వనరుల సద్వినియోగం సాధించడమే లక్ష్యంగా ఈ సమీక్ష నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.మరో కార్యక్రమంలో, కార్పొరేట్ ఆఫీస్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్.వి. రామశేషయ్య జూలై 31న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఆయనకు జీఎం కార్యాలయంలో ఘన వీడ్కోలు సభ నిర్వహించారు. ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో రామశేషయ్యను శాలువాతో సత్కరించి,



జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఆటో వర్క్‌షాప్ విభాగం సాంకేతిక అభివృద్ధిలో రామశేషయ్య సేవలు చిరస్మరణీయమని, నిబద్ధతతో విధులు నిర్వర్తించి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో ఎన్. రాధాకృష్ణ, బాలాజీ భగవతి జా, సి.హెచ్. అశోక్, ఆర్.వి.ఎస్.ఆర్.కే. ప్రసాద్, కిరణ్ కుమార్, నరేష్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## మందమర్రిలో సింగరేణి, రామగిరి రైళ్లు ఆపాలని వినతి

**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి రైల్వే స్టేషన్‌లో సింగరేణి ఎక్స్‌ప్రెస్, రామగిరి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు తక్షణమే హాల్ట్ కల్పించాలని కోరుతూ తెలుగు దేశం పార్టీ నాయకులు శనివారం రైల్వే స్టేషన్ మాస్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షుడు సంపత్ మాట్లాడుతూ ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ఈ రైళ్ల సేవలను వినియోగించుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ, మందమర్రి స్టేషన్‌లో హాల్ట్ లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైళ్లు ఆగకపోవడంతో సమీపంలోని ఇతర స్టేషన్లకు వెళ్లాల్సి వస్తోందని, దీనివల్ల అదనపు ఖర్చులతో పాటు సమయం వృథా అవుతోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ రెండు రైళ్లకు నిలుపుదల కల్పించాలని రైల్వే అధికారులను కోరారు. ప్రస్తుతం మొదటి ప్లాట్‌ఫామ్ వైపు



ఉన్న టికెట్ బుకింగ్ కౌంటర్‌ను రెండో ప్లాట్‌ఫామ్ వైపునకు మార్చాలని, తద్వారా ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని సూచించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రైల్వే శాఖ సానుకూలంగా స్పందించి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలపిన చుచుంద్, గ్రామస్తులు

**ప్రజాపక్షం / బైంసా :** భైంసా మండలంలోని చుచుంద్ గ్రామంలో శివాలయ కళ్యాణమండపానికి 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడంతో పాటు టెండర్ ప్రక్రియ ప్రారంభం అవడంతో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌ను చుచుంద్ గ్రామస్తులు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. సర్పంచ్ గణేష్, మాజీ సర్పంచ్ బాబురావు, డాక్టర్ శిశ, విజయ్ పటేల్, వెంకట్ రావు, యోగేష్, సిద్దిరాం, మాజీ కౌన్సిలర్ అడెల్లు నాయకులు సుభాష్ పాల్గొన్నారు.



## మైనర్లకు మోటార్ బైక్‌లు ఇవ్వడం నేరం

**ప్రజాపక్షం / ఖానాపూర్ :** ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్టేషన్ డ్రైవ్ నిర్వహించిన ఎస్సై రాహుల్ గైక్వాడ్ ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ప్రధాన కూడళ్ళ వద్ద పోలీఉలు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీలలో మోటార్ బైక్‌లు డ్రైవింగ్ చేస్తూ ఐదుగురు మైనర్లు పట్టుబడ్డారని, వారి తల్లిదండ్రులను పిలిపించి పిల్లలకి, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని, మైనర్లకు మోటార్ బైక్‌లు ఇవ్వడం నేరమని, అలా పిల్లలకి మోటార్ బైక్ ఇచ్చి ప్రోత్సాహించిన తల్లిదండ్రులపై కేసులు నమోదు అవుతాయని, అందు వలన పిల్లలకు మోటార్ బైకులు ఇచ్చి నిర్లక్ష్యంగా ఉండద్దని తల్లిదండ్రులను హెచ్చరించారు. ఐదుగురుపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలియజేశారు.

## ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఘన స్వాగతం



**ప్రజాపక్షం/నేరడిగొండః** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు శనివారం వచ్చిన జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు మండలంలోని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద ఘన స్వాగతం లభించింది. బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో మంత్రికి పూల బొకేలు అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రికి స్వాగతం పలికారు.

## సమైక్యభవన నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/నేరడిగొండః** నేరడిగొండ మండల కేంద్రంలోని అయ్యప్ప గ్రామ ఐక్య సంఘం నూతన భవన నిర్మాణానికి శనివారం భూమిపూజ నిర్వహించారు. స్థానిక సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. శంకుస్థాపన అనంతరం భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భవిత మండల సమాఖ్య అధ్యక్షురాలు బండి మౌనిక, గ్రామ సంఘాల సభ్యులు రజిత, గంగామణి, మాజీ ఎంపిపి రాథోడ్ సజన్, మాజీ జడ్పిటీసీ పండరి, సీసీ లింగరాజు, గంగాధర్ పాల్గొన్నారు.

## పిహెచ్‌సి భవనాన్ని ప్రారంభించి మంత్రి



**ప్రజాపక్షం/మావలః** మావల మండల కేంద్రం పరిధిలోని బట్టిసావర్గాం గ్రామంలో రూ. 1.43 కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం ఘనంగా ప్రారంభించారు. ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, స్థానిక శాసనసభ్యులు పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షిషాలతో కలిసి ఆయన ఈ భవనానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు భవనంలోని వివిధ విభాగాలను, రోగులకు కల్పించిన వసతులను పరిశీలించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ప్రభుత్వం ఈ నూతన భవనాన్ని అందుబాటులోకి తెచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాధన, స్థానిక ప్రజాప్రతినిదులు, వైద్య శాఖ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చిన్నారికి రూ 5 లక్షల ఎల్‌ఒసి చెక్కు అందజేత

**ప్రజాపక్షం/నిజాంసాగర్‌:** నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచు శ్రీధర్ కుమార్తె గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లిఖార్జున్ మానవతాదృక్పథంతో స్పందించారు. విషయం తెలుసుకున్న జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్ళగా ఆయన వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ 5 లక్షల ఎల్‌ఓసీ చెక్కును మంజూరు చేశారు.ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం ప్రజా ప్రతినిధుల భాధ్యత అని ఏలే మల్లిఖార్జున్ పేర్కొన్నారు. ఈ చెక్కు మంజూరు చేసిన ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావుకు శ్రీధర్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్‌ఆర్‌ఐ భుజంగారి భాస్కర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రజాపండరి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణపై విచారణ జరపాలి

### మాజీ సర్పంచ్ సముద్రాల రమేష్

**ప్రజాపక్షం/ముత్తారం** :పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ శివారులో గల రూ. 2 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని,దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ సముద్రాల రమేష్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా వినతి పత్రం సమర్పించారు.వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, ఖమ్మంపల్లి గ్రామ శివారులోని సర్వే నెం. 617 లో గల 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలని గతంలో ముత్తారం తహసిల్దార్ కి,రెవిన్యూ ఇన్స్పెక్టర్, అలాగే సర్వే కార్యాచరణ అధికారులకు విన్నవించడం జరిగింది. అక్కడ ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహించారు. ఆర్.అండ్.బి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఈ అత్యంత విలువైన కమర్షియల్ ప్రభుత్వ భూమిని కొంతమంది వ్యక్తులు అక్రమంగా కబ్జా చేశారని ఆయన ఆరోపించారు. ఈ భూమి కబ్జా కావడానికి పరోక్షంగా మద్దతు ఇచ్చిన ఆర్.ఐ నరేష్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని,విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై తగిన చర్యలు చేపట్టాలని కోరారు.తక్షణమే స్పందించి సదరు ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డులు, హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని కలెక్టర్‌ను వేడుకున్నారు.ఈ వినతిపత్రంతో పాటు ముత్తారం రెవెన్యూ అధికారులు ఇచ్చిన పంచనామా పత్రలు,భూమికి సంబంధించిన ఫోటోలను జతపరిచినట్లు ఆయన తెలిపారు.



## నిర్మల్‌లో ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిశిరం

### మూడు వందల మందికి పైగా పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ

**నిర్మల్ టౌన్/ ప్రజాపక్షం :** అవోపా (ఆర్యవైశ్య అఫిషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్) నిర్మల్ శాఖ ఆధ్వర్యలో హైదరాబాద్ సోమాజిగూడాలోని యశోదా హాస్పిటల్స్ సైజన్యంతో శనివారం ఉదయం స్థానిక పెన్షన్ ఆఫీసులో ఉచిత ఆర్థోపెడిక్ మెడికల్ హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ ఉచిత శిభిరంలో ప్రముఖ ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ అభిషేక్ బార్లీ పాల్గొని, దాదాపు 300 మంది రోగులకు మోకాళ్ళు, కీళ్ళు మరియు ఎముకలకు సంబందిచింన వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు అందించారు.

ఈ సందర్భంగా శిభిరానికి వచ్చిన ప్రజలకు ఉచితంగా బీపి, షుగర్, పరీక్షలతో పాటు ఎముకల సాంద్రతను అంచనా వేసి బిఎండి టెస్టలను కూడా చేశారు. పరీక్షల అనంతరం రోగులందరికీ అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో ఆవోపా జిల్లా, పట్టణ మరియు మహిళా విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇందులో జిల్లా అధ్యక్షులు దయానంద్, కార్యదర్శి అయిత వెంకట రమణ, కోశాధికారి సంతోష్ , పట్టణ అధ్యక్షులు జొన్న వినోద్, కార్యదర్శి నారాయణ, కోశాధికారి నరేందర్ సేవలందించారు.

అలాగే జోన్ చైర్మెన్ శ్రీనివాస్ గుప్తా, సెక్రెటరీ విలాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోలేశ్వర్, మహిళా జిల్లా అధ్యక్షురాలు శ్రీమాల, కార్యదర్శి మధవీలత, కోశాధికారి లావణ్యతోపాటు ఇతర కార్యవర్గ సభ్యులు ప్రాథమిక సభ్యులు పాల్గొని శిభిరాన్ని విజయవంతం చేశారు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగపడేలా ఈ ఉచిత వైద్య పరీక్షలు మరియు మందుల పంపిణీ చేపట్టడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఓటు చోరీతో పాటు సీటు చోరీ చేస్తున్న బజెపి ప్రభుత్వం

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్‌రెడ్డి

**ప్రజాపక్షం/నిజామాబాద్:** బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీతో పాటు సీటు చోరీ కూడా చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణను జిల్లా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మీనాక్షి నటరాజన్ పై తెలంగాణలో ఎలాంటి కేసులు లేవు కోర్టు నుంచి ఇప్పటివరకు ఎలాంటి నోటీసు కూడా అందలేదన్నారు. ఎవరో ఇచ్చిన లెటర్ ఆధారంగా స్క్రూటినీ పేరుతో మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించటం సరైంది కాదన్నారు. మీనాక్షి నటరాజన్ పూర్తిగా గాంధేయవాదంతో నడిచే వ్యక్తి అని, మేము గాంధీని చూడలేదు కానీ మేము చూసిన గాంధీ తత్వం మొత్తం మీనాక్షి నటరాజన్‌లో ఉందన్నారు. ఆమె తిన్న ప్లేటును ఆమె కడుక్కుంటుందని, ఆమె టీ గ్లాసులు ఆమెనే డస్ట్‌బిన్‌లో వేస్తుందని, ఆమె దుస్తులను ఆమెనే ఉతుక్కుంటారని, ఎప్పుడు కూడా ఐరన్ చేసిన బట్టలు వేసుకోలేదన్నారు. మీనాక్షి నటరాజన్ వ్యక్తిగతంగా ఎవరి గురించి కూడా మాట్లాడే వ్యక్తి కాదు, ఆమె ఎల్లప్పుడూ పాలసీల విషయంపైనే మాట్లాడుతుందన్నారు. గతంలో ఇందిరా గాంధీ ఉన్నప్పుడు బీజేపీకి వాజ్‌పేయి, అద్వాని రెండే సీట్లు ఉండేవి మేము అనుకుంటే బీజేపీకి ఆ రెండు సీట్లు కూడా రాకుండా చేసి బీజేపీని శూన్యం చేసే వాళ్లమని, కానీ ఆరోగ్య కాంగ్రెస్ పార్టీ పాలనలో తప్పొప్పులు చెప్పడానికి ప్రతిపక్షం ఉండాలనే ఆలోచనతో ఇందిరాగాంధీ బీజేపీకి రెండు సీట్లలో సహకరించడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రస్తుతం రాజ్యసభలో బీజేపీకి ప్రతిపక్షంగా మీనాక్షి నటరాజ్యం ఉంటే ఆమె వ్యక్తిగతంగా మాట్లాడకుండా బీజేపీ చేసే పాలనలో తప్పులకు పరిష్కారాన్ని బీజేపీకి తెలిపేలా ఉండేవారని, బీజేపీ అన్యాయంగా మీనాక్షి నటరాజన్‌గా నామినేషన్ దాఖలను స్క్రూటినీ పేరుతో తొలగించడాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. నిజాంగా వారు రాజ్యసభ సీటు కావలని ఏ రోజు కోరుకోలేదు. కానీ రాహుల్‌గాంధీ మీనాక్షి నటరాజన్ అటువంటి గాంధేయవాది రాజ్యసభలో ఉంటే బీజేపీకి సలహాలిస్తూనే కాంగ్రెస్ పార్టీకి అండగాఉ ండేవారని ఇవ్వటం జరిగిందన్నారు.వారు గతంలో మధ్యప్రదేశ్ ఎంపీగా చేయటం జరిగింది దాంతో వారికి వచ్చే పెన్షన్‌తో జీవనం గడుపుతున్నారు. వారు ఎక్కడికి వెళ్లినా ట్రేన్‌లో వెళుతారు తప్ప ఎప్పుడూ కూడా ఇతరుల డబ్బును ఆశించరన్నారు.



## పద్మశాలి సమాజ అభ్యున్నతికి కృషి చేస్తాం : భీమర్తి రవి

### నూతన కార్యవర్గం ఏకగ్రీవం




**ప్రజాపక్షం/నిజామాబాద్:** పద్మశాలి సమాజ అభ్యున్నతికి కృషి చేస్తామని భీమర్తి రవి అన్నారు. నగరంలో కొండా లక్ష్మ ణ్ బాపూజీ పద్మశాలి అభివృద్ధి కమిటీ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. ఎన్నికల అధికారిగా చౌటి భూమేశ్వర్ వ్యవహరించగా పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పెంట దత్తాద్రి, సలహాదారులుగా అమృతాపూర్ గంగాధర్, ఎస్ఆర్ సత్యపాల్, బిల్లా మహేష్, బొట్టు వెంకటేష్‌ల సమక్షంలో ఈ ఎన్నిక ప్రక్రియ పాదర్శకంగా ముగిసింది. ఈ నూతన కార్యవర్గం 2026 2028 వరకు రెండేళ్ల కాలపరిమితితో సేవలు అందించనున్నారు.

**నూతన కార్యవర్గం :** అధ్యక్షులు భీమర్తి రవి, ప్రధాన కార్యదర్శి కొండవత్రి రాజేందర్ (లక్కొరా), కోశాధికారి మేక శ్రీనివాస్, ఉపాధ్యక్షులు క్యాతం జగన్మోహన్, తేలి ప్రదీప్, చిలువేరి గణేష్, సహాయ కార్యదర్శి ఇరుముల్ల శివలింగం, సురుకుట్ల భాస్కర్, అంకం రాజేందర్, ప్రచార కార్యదర్శి పల్నాటి రఘు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ధోర్నాల రవి, ఈసీ మెంబర్స్ శ్రీరాం దత్తాద్రి, గోవిందరాజులు, గంగుల రవి, గుండెల్లి కృష్ణలు ఎన్నికై ప్రమాణ స్వీకారం చేశారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ రూరల్ :** బడి ఈడు పిల్లలను డిలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ తల్లిదండ్రులకు సూచించారు. బడిబాటలో భాగంగా శనివారం ధర్పల్లి మండలంలోని గోవింద్‌పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తూ తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల చదువులతో కలిగే ప్రయోజనాలను వివరించారు. గ్రామంలోని చిన్నారులను బడిలో చేర్పించాలని ప్రచారం చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు.

## యూరియా యాప్‌తో రైతులకు తప్పని తిప్పలు

### ప్రభుత్వ ఆలోచన రైతుల సంక్షేమం కోసం యాప్‌తో మళ్లీ పెరుగుతున్న క్యూలైన్లు

### జిల్లా అధికారుల ఆదేశాలు పట్టించుకోని ఫర్టిలైజర్ దుకాణదారులు

### జిల్లాలో ఎలాంటి యూరియా కొరత లేదన్న వ్యవసాయాధికారులు

**ప్రజాపక్షం/నిజామాబాద్:** ప్రభుత్వం ఒకటి తలిస్తే ఫర్టిలైజర్ దుకాణదారులు మాత్రం మరొకల వ్యవహరిస్తున్నారు. రైతుల సంక్షేమం యూరియా వాడకం తగ్గించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఫర్టిలైజర్ యాప్‌తో యూరియాను రైతులకు అందిస్తున్న విషయం విధితమే. కాగా రైతులకు కావల్సిన ఎరువుల కోసం గతంలో క్యూలో చెప్పులు పెట్టిన పరిస్థితి అందరికి తెలిసిందే కాగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సదుద్దేశ్యంతో ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ యాప్‌తో కిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని చాలా మంది రైతులకు స్మార్ట్ ఫోన్లు లేక ఉన్న ఎలా బుక్ చేసుకోవాలో తెలియక అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. యాప్‌ను తొలగించాలని పలుచోట్ల నిరసనలు చేపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలోని రైతులకు అవగాహన లోపంతో యాప్ వాడకం తెలియక రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. పట్టా పాస్ పుస్తకంలోని ఫోన్ నెంబర్ పని చేయకపోవటం ఒక సమస్య అయితే పట్టా పాస్ పుస్తకందారుడు గల్ఫ్‌లో ఉండటంతో ఓటీపీ రాక మరో ఇబ్బందిగా మారింది. సమస్యను పరిష్కరించేందుకు యూరియా కోసం కొత్త ఫోన్ నెంబర్ మార్చుకునే వెసులుబాటు కల్పించినప్పటికీ ఏఈఓ ల దగ్గరకు వెళ్లి రైతులు మార్చుకోవల్సి వస్తుంది. ఏఈఓలు అందుబాటులో లేక చాలాచోట్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులకు అవసరమైన యూరియా అందుబాటులోనే ఉందని ఎలాంటి ఆందోళన చెందకుండా ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన స్థానికంగా ఉన్న ఏఈఓ, మండల వ్యవసాయాధికారులు పరిష్కరించేలా చర్యలు చేపట్టామని జిల్లా అధికారులు చెబుతున్న మాట. ఫర్టిలైజర్ యాప్‌తో రైతులు బుక్ చేసుకోవటానికి మొత్తం మూడు విడతలుగా యూరియా తీసుకునేందుకు యాప్‌తో పొందుపర్చారు. మొదటి విడతలో ఎకరాకు ఒక్క యూరియా బస్తా చొప్పున అవకాశం కల్పించినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఎరువుల దుకాణదారులు మాత్రం యూరియా యాప్‌తో బుక్ చేసుకున్న రైతులకు ప్రస్తుతం అవసరం లేని ఇతర ఎరువులు, క్రిమిసంహారక ఉత్పత్తులు, మందులు అంటగడుతున్నారని యూరియా కొనుగోలుకు తక్కువ డబ్బులు అవుతున్నాయని, ఇతర ఎరువుల కొనుగోలుకు ఎక్కువగా అవుతున్నాయని ఇబ్బందులు పడుతున్నారు.



ఎరువుల దుకాణం వద్ద ఓటీపీ కోసం మళ్లీ క్యూలో నిలబడే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు చెబుతున్నారు. యాప్ వచ్చాక కూడా ఎరువుల దుకాణం వద్ద గంటల తరబడి నిలబడే పరిస్థితి ఏర్పడుతుందని, యాప్ లేకుండా వ్యవసాయ రైతులకు పట్టా పాసు పుస్తకం ఆధారంగా భూమిని బట్టి ఒకేసారి మొత్తం ఎరువులు సొసైటీ ద్వారా అందజేయాలని, లేని పక్షంలో ఎరువుల దుకాణం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కలెక్టర్ ఇలా త్రిపాఠి సైతం ప్రకటన విడుదల చేస్తూ ఎరువులు కొన్ని రైతులకు ఇతర ఉత్పత్తులను కొనాలని ఒత్తిడి చేయవద్దని ఆదేశించినప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కావటం లేదని, ఇతర ఉత్పత్తులు తీసుకోకుంటే యాప్ సిగ్నల్ రావటం లేదని, ఎరువుల దుకాణదారులు దుకాణం చుట్టూ తిప్పుకుంటున్నారని రైతులు చెబుతున్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామ శివారులో శనివారం జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి,ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్ తోపాటు వార్డు సభ్యులతో కలిసి వెళ్లి ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉపాధి కూలీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కూలీలు నిర్ససించిపోకుండా ఉండేందుకే ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.పని ప్రదేశాలలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీడ సౌకర్యం, తాగు నీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులను కోరారు. కూలీలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆమె ఆకాంక్షించారు.తీవ్రమైన ఎండలో తమకు మజ్జిగ పంపిణీ చేయడం పట్ల కూలీలు సర్పంచ్ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్,కారోబార్ ప్రభాకర్ తో పాటు వార్డు సభ్యులు,కూలీలు పాల్గొన్నారు.

# వారంలో 64 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, 9 మందికి కారాగార శిక్ష

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో గడిచిన వారం రోజుల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 64 నమోదు కాగా రూ. 5 లక్షల 50 వేల జరిమానా సంబంధిత కోర్టులు విధించాయని, వీరిలో 9 మందికి వారం రోజల పాటు జైలుశిక్ష విధించడం జరిగిందని, నిజామాబాద్ ఇన్‌చార్జి పోలీసు కమిసనర్ (కామారెడ్డి జిల్లా ఎస్‌పి) యం.రాజేష్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పిఎస్‌లలో గడిచిన వారంరోజుల్లో నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ కోర్టులలో వారిని హాజరు పరచగా వీరిలో 9 మందికి వారం రోజుల పాటు జైలుశిక్ష విధించడం జరిగిందన్నారు. కావున ప్రజలు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదన్నారు. మోటర్ వెహికల్ యాక్టు 1989 (చట్ట సవరణ 2019) అమలులో ఉన్నందున డ్రంక్ అండ్ డ్రైవ్ లో మొదటిసారి పట్టుబడినట్లయితే రూ. 10 వేల జరిమానా లేదా ఆరునెలల జైలుశిక్ష లేదా జరిమానాతో పాటు జైలుశిక్ష విధించబడును. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ లో రెండోసారి పట్టుబడినట్లయితే రూ. 15 వేల జరిమానా లేదా జైలుశిక్ష లేదా జైలుశిక్షతోపాటు జరిమానా విధించబడును. ప్రజలు గమనించాలని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ 64 మంది పట్టుబడగా వారిని నిజామాబాధ్, బోధన్, ఆర్మూర్ కోర్టులలో హాజరు పరచగా ఇందులో 9 మందికి వారంరోజుల పాటు జైలుశిక్ష విధించడం జరిగిందని, మిగిలిన వారికి రూ. 5 లక్షల 50 వేల జరిమానా విధించినట్టు పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలో చేసిన తనిఖీలలో అధిక మొత్తంలో త్రాగి వాహనాలు నడిపి పోలీస్ వారికి పట్టుబడడం జరుగుతుందన్నారు. నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్, ట్రాపిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సమీపాలలో వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 8వ తేదీ నుంచి 12వతేదీ వరకు వాహన తనికీలు నిర్వహించగా ఇందులో మొత్తం 64 కేసుల నమోదు చేయడం జరిగిందన్నారు. నిజామాబాద్ ఇన్‌చార్జి పోలీసు కమిసనర్ (కామారెడ్డి జిల్లా ఎస్‌పి) యం.రాజేష్ చంద్ర కింది గమనికలు తెలిపారు. ప్రజలు మద్యంసేవించి వాహనాలు నడపరాదని, వాహనదారులు వాహనానికి సంబంధించిన పత్రాలు సక్రమంగా తమ వద్ద ఉంచుకోవాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారి లైసెన్సు ఆరునెలల పాటు సస్పెండ్ చేయబడుతుందని, మద్యం తాగి



వాహనం నడిపి అనుకోని రోడ్డు ప్రమాదం జరిగినట్లయితే ఇన్సురెన్సు లభించదన్నారు. మైనర్లు తాగి వాహనం నడిపి పోలీస్ వారికి దొరికినట్లయితే మైనర్, వెహికల్ ఓనర్‌పైన చార్జ్ షీట్ నమోదు చేయబడునన్నారు. అలాగే జైలుశిక్ష విదించే అవకాశం ఉందన్నారు. ఒక సారికంటే ఎక్కువసార్లు పట్టుబడినట్లయితే జైలుశిక్ష విధించబడుతుందన్నారు. మోటర్ వెహికల్ యాక్టు 1989 (చట్ట సవరణ 2019) అమలులో ఉన్నందున డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మొదటిసారి పట్టుబడినట్లయితే రూ. 10 వేల జరిమానా లేదా ఆరునెలల జైలుశిక్ష లేదా జరిమానాతో పాటు జైలుశిక్ష విధించబడును. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ లో రెండోసారి పట్టుబడినట్లయితే రూ. 15 వేల జరిమానా లేదా జైలుశిక్ష లేదా జైలుశిక్షతోపాటు జరిమానా విధించబడుతుందన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రానికి చెందిన పెండం గణేష్ సతీమణి స్వప్న ఇటీవల అకాల మరణం చెందారు.ఈవిషయం తెలుసుకున్న మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ శనివారం వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ముందుగా మృతురాలు స్వప్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న,మాజీ జడ్పీటీసీ ఎల్లె రామ్మూర్తి, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం,ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం, మాజీ సర్పంచులు తీగల సమ్మయ్య,ఎరుకల ఓదెలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్లపల్లి రాయమల్లు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామా అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

**ప్రజాపక్షం/పాపన్నపేట:** పాపన్నపేట, ప్రతి గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శనివారం పాపన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో ఆయన సుడిగాలి పర్యటన నిర్వహించి, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా బోరుబావులకు విద్యుత్ మోటార్లను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మమేకమైన ఆయన స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, తాగునీరు, విద్యుత్, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటికి తక్షణ పరిష్కారం చూపడమే తమ బాధ్యత అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటానని, ప్రతి గ్రామం అభివృద్ధి బాటలో నడవాలన్నదే తన ఆకాంక్ష అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, సర్పంచుల పో రం అధ్యక్షులు వెంకటేశం, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, స్థానిక సర్పంచులు శేఖర్, లక్ష్మి, దండోళ్ళ సుశీల,కనకదుర్గ, శ్రీధర్, అధికార ప్రతినిధి శ్రీకాంత్, మాజీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, భరత్ గౌడ్, ఆకుల శ్రీనివాస్, ప్రేమ్, గౌస్, చోటు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# దొంగతనం చేసిన వ్యక్తిని, అతనికి సహాయం చేసిన వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు

**ప్రజాపక్షం / సారంగాపూర్ :** గత నేలలో రామాలయం గుడిలో గల 15తులాల రెండు వెండి కిరీటాలు దొంగతనం జరగగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో అనుమానస్పదంగా తిరుగుతున్న సారంగాపూర్ గ్రామానికి చెందిన తునికి గంగా చారి అను వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా విచారణలో భాగంగా అతడు తాను మద్యం తాగుడుకు బానిసై తాగడానికి డబ్బులు లేకపోవడంతో దొంగతనం చేయాలని నిర్ణయించుకుని రామాలయం గుడిలో గల వెంకటేశ్వర స్వామికి సంబందించిన రెండు వెండి కిరీటాలను దొంగతనం చేశానని, ఒప్పుకుని అట్టి రెండు వెండి కిరీటాలను జగిత్యాలలోని కట్టా లక్ష్మ ణ చారి అను వ్యక్తి వద్ద వాటిని ముక్కలుగా కట చేసి జగిత్యాలలోని పుదలే గణేష్ అను వ్యక్తి వద్ద వాటిని కరిగించి అందులో నుండి రెడు తులాల వెండిని అమ్ముకుని వచ్చిన డబ్బులతో మద్యం తాగి జల్సాలు చేశానని ఒప్పుకున్నాడు. గంగాచారి వద్ద నుండి




13 తులాల వెండిని స్వాదీనం చేసుకుని అతనికి సహాయం చేసి కిరీటాలను కట్ చేసిన వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకుని అరెస్టు చేయడం జరిగిందని ఎస్సై గీత తెలిపారు. అలాగే దేవాలయాల్లో, ప్రార్థన మందిరాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా ఎస్సై గీత పేర్కొన్నారు.

# హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు

- పంచామృత అభిషేకాలు, చందన అలంకరణలతో ఆలయాలు కళకళ
- అన్నదాన సేవల్లో ముందున్న దాతలు, భక్తులు
- భక్తి మార్గంతో మనశ్శాంతి సాధ్యం
- పూజారి మెట్టు రాములు శర్మ
- గ్రామాల వారీగా ఉత్సాహంగా నిర్వహణ

**ప్రజాపక్షం/కౌడిపల్లి:** మండల పరిధిలో శనివారం హనుమాన్ ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. వెల్మకన్న గ్రామంలోని బాలవీర హనుమాన్ ఆలయంలో పూజారి మెట్టు రాములు శర్మ ఆధ్వర్యంలో ఉదయం పంచామృత అభిషేకం, చందన అలంకరణ, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముప్పిడి శ్రీనివాస్ గౌడ్



కుటుంబ సభ్యులు, లండన్‌కి చెందిన ఎన్నారై భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ భగవత్ కార్యాలలో పాల్గొనడం ద్వారా మనసుకు ప్రశాంతత కలుగుతుందని, ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు.

# జిల్లా సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులుగా కుర్తివాడ సర్పంచ్ శ్రీధర్

**ప్రజాపక్షం/పాపన్నపేట :** జిల్లా సర్పంచుల ఫోరం ఉపఅధ్యక్షుడిగా కుర్తివాడ గ్రామ సర్పంచ్, యువనేత శ్రీధర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ చేతుల మీదుగా శనివారం కుర్తివాడ లో శ్రీధర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. సర్పంచుల సమస్యల పరిష్కారానికి శ్రీధర్ కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్‌కు శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని సర్పంచుల హక్కులు, గ్రామాభివృద్ధి అంశాలపై సమన్వయంతో పని చేస్తూ ఫోరంను బలోపేతం చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# బోయిన్‌పేట్‌లో నూతన రోడ్డు పనులను ప్రారంభించిన కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి



**ప్రజాపక్షం/ముత్తారం :** బోయిన్‌పేట్ 6వ వార్డు పరిధిలోని గౌడ కులస్తుల కళ్ళు మండుగ నుండి నాగులమ్మ గుడి వరకు నూతన రోడ్డు నిర్మాణ పనులను 6వ వార్డు కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ పనులను చేపట్టినట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీలత క్రాంతి మాట్లాడుతూ.. బోయిన్‌పేట్ పరిధిలో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, ఎంతగానో సహకరించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే వార్డు అభివృద్ధి పనులకు పూర్తి మద్దతు ఇస్తున్న మున్సిపల్ చైర్మన్ వొద్నాల శ్రీనివాస్,వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ మనోహర్ కి బోయిన్‌పేట్ ప్రజల తరపున ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు ప్రకటించారు.రాబోయే రోజుల్లో కూడా వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా కౌన్సిలర్ స్పష్టం చేశారు. స్థానిక నాయకులు,వార్డు ప్రముఖులు బోయిన్‌పేట్ ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి అవమానం

**ప్రజాపక్షం/వెల్దుర్తి:** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం శేరిలా గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహం చేతివేలిని గుర్తు తెలియని దుండగులు శుక్రవారం రాత్రి విరగొట్టారు. శనివారం ఉదయం గమనించిన స్థానికులు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు వెల్దుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. విషయం తెలియగానే శనివారం వెల్దుర్తి ఎస్ఐ రాజు పోలీస్ సిబ్బంది



సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. విరిగిన అంబేద్కర్ విగ్రహం వేలికి మరమ్మతులు చేయిస్తున్నామని ఎస్సై చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.